క్లుప్తంగా

నిందితులను శిక్షించాలని ఎస్పీకి వినతి



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

నల్లగొండ క్రైం : మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థి నవీన్‌ను హత్య చేసిన నిందితులను శిక్షించాలని కోరుతూ బీఆర్‌ఎస్‌పీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ఆధ్వర్యంలో మంగళవారం ఎస్పీ అపూర్వరావుకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చినవారిలో యుగేందర్, నోముల శంకర్‌యాదవ్, కాంత్రి యాదవ్, రాజు తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న గంగాధర్‌రావు

నకిరేకల్ : మండలంలోని మంగళపల్లి గ్రామంలో బుడిగ జంగాల కాలనీకి చెందిన పర్వతం శంకర్ ఇటీవల మృతి చెందాడు. మంగళవారం స్థానిక బీఆర్‌ఎస్ నేత బచ్చుపల్లి గంగాధర్ రావు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎంఎస్ చైర్మన్ సురేష్‌గౌడ్, రంగప్ప, తుమ్మల నగేష్, సైదులు తదితరులు ఉన్నారు.

కంటి వెలుగు ప్రారంభం

నార్కట్‌పల్లి : మండలంలోని బి. వెల్లంల గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ యానాల మాధవి, ఎంపీటీసీ చిరుమర్తి యాదయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్‌పై అవగాహన

చండూరు(గట్టుప్పల) : ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన (ఆయుష్మాన్‌భారత్)ను సద్వినియోగం చేసుకోవాలని గట్టుప్పల ఎంపీటీసీ అవ్వారి గీత అన్నారు. స్థానిక మీ సేవా కేంద్రంలో ఆయుష్మాన్‌భారత్‌లో ఆమె నమోదు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్‌భారత్‌ను అర్హులు నమోదు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో మీ సేవా కేంద్రం నిర్వాహకులు చెరుపల్లి కృష్ణ, కర్నాటి అబ్బయ్య తదితరులు ఉన్నారు.

అధిక ధరలకు అమ్మితే ఫిర్యాదు చేయండి

నల్లగొండ రూరల్ : జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో ఎమ్మార్పీ ధరలకు మించి ఏదైనా వస్తువు విక్రయిస్తే అక్కడే ఉన్న అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని నల్లగొండ ఆర్టీసీ డీఎం జి.రామ్మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ ప్రయాణికుల సౌకర్యం కోసం బస్ స్టేషన్‌లో అన్ని వసతులు కల్పించామన్నారు. మరుగుదొడ్లు, తిరుపతి ఆన్‌లైన్ బుకింగ్, చిన్నారులకు పాలు ఇచ్చేందుకు ప్రత్యేక గది, తాగునీరు వసతి ఏర్పాటు చేశామని తెలిపారు.

ఏకపక్ష తీర్మానాలు సరికాదు

నకిరేకల్ : అధికార బలం ఉందని మున్సిపాలిటీ పాలకవర్గ సమావేశాల్లో ఏకపక్ష తీర్మానాలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ నాయకుడు దైద రవీందర్ అన్నారు. మంగళవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో వివిధ అభివృద్ధి పనుల్లో నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపించారు.

చెక్ పవర్ పునరుద్ధరించాలి

కట్టంగూర్ : మేజర్ గ్రామ పంచాయతీ కట్టంగూర్ అభివృద్ధికి చెక్ పవర్‌ను పునరుద్ధరించాలని కట్టంగూర్ సర్పంచ్ చెనగోని సతీష్ అధికారులను కోరారు. మంగళవారం కట్టంగూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో వార్డు సభ్యులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అవిశ్వాసం తీర్మానంతో ఉప సర్పంచ్ పదవి రద్దు చేసిన అధికారులు నేటికీ మరొకరికి చెక్‌పవర్ ఇవ్వకపోవడంతో గ్రామాభివృద్ధి పనులు, సిబ్బంది వేతన చెల్లింపులు నిలిచిపోయాయని తెలిపారు. ఈ సమావేశంలో వార్డు సభ్యులు కాపుగొంటి గోపి, పాడిచేటి శ్రీకాంత్, ఊట్కూరి లక్ష్మి గోశిక భాగ్యలక్ష్మి, చెరుకు జ్యోతిరామన్న, నిమ్మల యాదయ్య ఉన్నారు.

క్యాన్సర్ నివారణపై అవగాహన

నల్లగొండ : పట్టణ శివారులోని చర్లపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్ కె సుల్తానా ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు క్యాన్సర్ నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ టి.అరుంధతి, మహాత్మా గాంధీ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.అనురాధ, నల్లగొండ సీనియర్ సివిల్ జడ్జి డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ బి.దీప్తి, దిశ గ్రామీణ అభివృద్ధి సేవా సంస్థ చైర్మన్ డాక్టర్ అంబేద్కర్, అధ్యక్షుడు శ్రీనివాస్ ఈ కార్యక్రమానికి హాజరై విద్యార్థులకు క్యాన్సర్ నివారణపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జక్కె పద్మ, డాక్టర్ హిమజ, అధ్యాపక బృందం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



నకిరేకల్ : శాస్త్ర స్కూల్‌లో సైన్స్ డే లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



శాలిగౌరారం : విద్యార్థులు తయారుచేసిన పరికరాలను పరిశీలిస్తున్న ఎస్‌ఐ సతీష్

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్, డాక్టర్ అంతటి శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనాథ్‌పటేల్, శివరాణి, శ్రీనివాసులు, నవీన్, గంజి శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేశ అభివృద్ధికి మూలం సైన్స్

దేశ అభివృద్ధికి సైన్స్ మూలం అని నల్లగొండ పట్టణంలోని టిక్‌ట్రీ పాఠశాల చైర్మన్ గింజల నరేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పాఠశాలలో నిర్వహించిన జాతీయ సైన్స్ దినోత్సవంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు వివిధ సైన్స్ ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గడ్డం మంగారెడ్డి విద్యార్థులు తదితరులు ఉన్నారు.

నకిరేకల్‌లో..

నకిరేకల్ : మున్సిపల్ కేంద్రంలోని శాస్త్ర ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల చైర్మన్ చంద్రశేఖర్, ప్రిన్సిపాల్, వేణుగోపాల్‌రెడ్డి, ఏవీ నాగేశ్వరరావు, డైరెక్టర్ సరితారెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నక్కలపల్లి హైస్కూల్‌లో..

నార్కట్‌పల్లి : సీవీ రామన్ జయంతిని పురస్కరించుకుని మండలంలోని నక్కలపల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం సైన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సైన్స్ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం పాఠశాల సైన్స్ ఉపాధ్యాయురాలు మారోజు ఉమ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మారయ్య, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రమేష్, నరేందర్, హలీం, బాలారెడ్డి, వెంకన్న తదితరులు ఉన్నారు.

తేరట్‌పల్లిలో..

చండూరు(గట్టుప్పల) : తేరట్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు సాయిరాం, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదావత్ లచ్చిరాం, ఉపాధ్యాయులు నర్సింహ, రాణి, వెంకటేశ్వర్లు, ట్యూటర్స్ సుష్మ, నవ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

శాలిగౌరారంలో..

శాలిగౌరారం : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గీతాంజలి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాత్మక చార్టులు, ఉపకరణాలను ఎంఈఓ నాగయ్య, ఎస్‌ఐ సతీష్, ఏపీజీవీబీ మేనేజర్ ప్రవీణ్‌కుమార్ సందర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ దొంతూరి పరమేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

చిట్యాల : ప్రతిఒక్కరూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి అన్నారు. చిట్యాల పట్టణంలోని లోయోలా టెక్నో స్కూల్‌లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శన, ఫుడ్ ఫెస్టివల్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ముందుగా సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉత్తమ ప్రదర్శన చేసిన విద్యార్థులకు మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు పందిరి గీతారమేష్, జడల పూలమ్మ చిన మల్లయ్య, జిట్ట పద్మబోందయ్య, స్కూల్ చైర్మన్ ఎన్.ఎఫ్.సుందర్‌రాజ్, ప్రిన్సిపాల్ ఎండీ. జమీరొద్దిన్, డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు కిరణ్, వెంకన్న, శ్రవణ్‌కుమార్, మధు, లక్ష్మి, జానకి, ఉష, నర్మద, రాణి, లావణ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పాలనలో సామాన్యులపై భారం



నల్లగొండలో మాట్లాడుతున్న బంగారు శృతి

రామగిరి(నల్లగొండ) : బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో సామాన్య ప్రజలపై మోయలేని భారం పడిందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి అన్నారు. మంగళవారం 5వ వార్డు కలెక్టరేట్ వద్ద జరిగిన బీజేపీ శక్తికేంద్రాల కార్నర్ మీటింగ్ ముగింపు సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో విద్యుత్ చార్జీలు, బస్సు చార్జీలు భారీగా పెంచారని అన్నారు. 2014 నుంచి నేటి వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్లకు నిధులు విడుదల చేయడం లేదని, దీంతో ప్రజలు సొంతంగా వ్యాపారాలకు నోచుకోలేకపోతున్నారని విమర్శించారు. శక్తికేంద్రం ఇన్‌చార్జ్ పున్న వెంకన్న జాధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, బండారు ప్రసాద్, మొరిశెట్టి నాగేశ్వరరావు, పోతెపాక సాంబయ్య, గాయం భూపాల్‌రెడ్డి, గడ్డం మహేష్, ఆవుల మధు, వేణు, చంద్రశేఖర్, శివనేత, నీరజ, సుధారాణి, ప్రసన్న పాల్గొన్నారు.

వ్యవసాయ సబ్సిడీలు ఎత్తివేసిన సీఎం

నల్లగొండ రూరల్ : రైతు బంధు ఇచ్చి వ్యవసాయానికి ఇచ్చే అన్నిరకాల సబ్సిడీలను సీఎం కేసీఆర్ ఎత్తివేశారని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. మంగళవారం నల్లగొండ మండలంలోని ఖుదావన్‌పురంలో నిర్వహించిన వీధి కార్నర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎరువులు, మందు పంపులు, వ్యవసాయ పరికరాలు, డ్రిప్, స్ప్రింక్లర్లు, విత్తనాలు, పురుగు మందులపై సబ్సిడీలను రాష్ట్ర ప్రభుత్వం ఎత్తివేసిందని పేర్కొన్నారు. సొంత జాగా ఉంటే రూ 5 లక్షలు ఇస్తామని చెప్పి, నేడు రూ.3 లక్షలు ఇస్తామని ప్రకటన చేయడం సరికాదన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే ఉచిత విద్య, వైద్యం పేదలందరకీ ఇళ్లు, ఫసల్ బీమా యోజన అమలు చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో కొత్తపల్లి వెంకటేష్, పూల మధు, నర్సింహ, అనిల్, లింగయ్య, యాదయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యం

చండూరు : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమని హైదరాబాద్ ఆర్‌కే పురం డివిజన్ కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రజా గోస–బీజేపీ భరోసా కార్నర్ సమావేశాన్ని మున్సిపల్ పరిధిలోని అంగడిపేట (ఓంకారేశ్వర) శక్తి కేంద్రంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బీఆర్‌ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకుని అప్పుల తెలంగాణగా మార్చారని విమర్శించారు. శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ సోమ నరసింహ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బూత్ కమిటీల అధ్యక్షులు భూతరాజు స్వామి, ఇరిగి వెంకటేశం, జిల్లా ఉపాధ్యక్షుడు కోమటి వీరేశం, మున్సిపల్ ఇన్‌చార్జ్, జిల్లా కార్యదర్శి దర్శనం వేణుకుమార్, కౌన్సిలర్ గుంటి వెంకటేశం, జిల్లా కార్యవర్గ సభ్యుడు సముద్రాల వెంకన్న, కొత్తపాటి సతీష్, మున్సిపల్ అధ్యక్షుడు అన్నెపర్తి యాదగిరి, ఇరిగి ఆంజనేయులు, భిక్షం, మౌనిక, రమాదేవి, శంకర్ యాదవ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

సంకీర్తన కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

మర్రిగూడ : మండలంలోని లెంకలపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు మానె శోభన్‌బాబు కుమార్తె సంకీర్తన ఇటీవల హైదరాబాద్‌లో రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. విషయం తెలుసుకున్న తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్, దేవరకొండ డీఎస్పీ నాగేశ్వర్‌రావు మంగళవారం లెంకలపల్లి గ్రామానికి చేరుకుని సంకీర్తన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్, ఎస్‌ఐ సైదాబాబు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి పీలుస్తూ పట్టుబడిన యువకులకు కౌన్సిలింగ్

నల్లగొండ క్రైం : గంజాయి పీలుస్తూ పట్టుబడిన యువకులకు, వారి కుటుంబ సభ్యులకు మంగళవారం నల్లగొండ టూటౌన్ పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. గంజాయి పీల్చడం వల్ల నాడీ వ్యవస్థ దెబ్బతిని మెదడు పనిచేయకపోవడంతోపాటు పిచ్చిగా ప్రవర్తించి ఏం చేస్తారో వారికే తెలియదన్నారు. శరీర భాగంలోని 170 అవయవాలపై గంజాయి మత్తు ప్రభావం చూపుతుందన్నారు. యువకులకు సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఎస్‌ఐ రాజశేఖర్‌రెడ్డి కౌన్సిలింగ్ ఇచ్చారు.

సెయింట్ జోసఫ్ పాఠశాల వార్షికోత్సవం

మునుగోడు : మండల కేంద్రంలోని సెయింట్ జోసఫ్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల వార్షికోత్సవానికి హాజరైన అతిథులకు జ్ఞాపికలు అందచేసి శాలువాలతో సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. సర్పంచ్ మిర్యాల వెంకన్న, ఎంపీటీసీ బొడ్డు శ్రావణినాగరాజుగౌడ్, ఎస్‌ఐ సతీష్ రెడ్డి, కరస్పాండెంట్ జగన్‌మోహన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఎల్జిబెత్‌రాణి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ

నల్లగొండ టౌన్ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రోగుల సహాయకులకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం 237వ రోజు ఉచితంగా అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ మాజీ గవర్నర్ గోలి అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఉచిత అల్పాహార పంపిణీ కార్యక్రమం దాతల సహకారంతో నిరంతరాయంగా కొనసాగిస్తామన్నారు. అనంతరం క్లబ్ సభ్యుడు గట్టుపల్లి రవీందర్‌రెడ్డి తన 50 మంది బంధుమిత్రులతో అల్పాహారం పంపిణీకి ఆర్థికసాయం చేయించినందుకు పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ సతీష్‌కుమార్ కోడె, జీఎల్‌టీ కోఆర్డినేటర్ కేవీప్రసాద్, జోనల్ చైర్‌పర్సన్ గట్టుపల్లి అశోక్ రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు చిలుకూరి రామకృష్ణ, దశరథ, లింగయ్య, సత్యనారాయణ, భిక్షం, చండికేశ్వర్, మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి మఠం వరకు పాదయాత్ర



పాదయాత్ర చేస్తున్న వెల్లెంకి వెంకటాచార్యులు

హైదరాబాద్ అబ్దుల్లాపూర్‌మెట్ నుంచి కర్నూల్ జిల్లా బ్రహ్మంగారి మఠం వరకు 71 సంవత్సరాల వెల్లంకి వెంకటాచార్యులు పాదయాత్ర చేపట్టారు. ఈ క్రమంలో మంగళవారం ఆయన నల్లగొండ మీదుగా వెళ్లారు. దేశ క్షేమం, అందరూ ఆరోగ్యంగా, సుఖశాంతులతో ఉండాలన్న ఉద్దేశంతో పాదయాత్ర చేపట్టానని తెలిపారు. ఈ పాదయాత్ర మొత్తం 37 రోజుల్లో పూర్తవుతుందని అన్నారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్ నల్లగొండ

మేరు కులస్తులకు రుణాలు ఇవ్వాలి



నల్లగొండ : అభివాదం చేస్తున్న నాయకులు

నల్లగొండ టౌన్ : మేరు కులస్తులకు ఫెడరేషన్ ఏర్పాటు చేసి వారికి అవసరమైన రుణాలు అందజేయాలని మేరు సంఘం జిల్లా నాయకులు గుంటి మల్లికార్జున్, కొక్కు మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టైలర్స్ డే సందర్భంగా స్థానిక సంఘం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థులకు యూనిఫాం కుట్టడానికి మేరు కులస్తులకు అవకాశం కల్పించాలన్నారు. ఆధునిక కుట్ట మిషన్లను సబ్సిడీపై అందజేయాలని, అర్హులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, 50 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నామ రాంప్రసాద్, మేడిగ ప్రకాష్, పానుగంటి కిరణ్, ఆడెపు నరేష్, టంగుటూరి సుధాకర్, రాము, భద్రయ్య పాల్గొన్నారు.

నకిరేకల్ : టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నకిరేకల్‌లో టైలర్స్ డై వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మెయిన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన టైలర్స్ యూనియన్ జెండాను నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘ ప్రతినిధులు చంద్రయ్య, నరేందర్, వెంకటేశ్వర్లు, గంజి కల్పన, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో టైలర్లకు సన్మానం

శాలిగౌరారం : టైలర్స్ డే సందర్భంగా మండల కేంద్రంలోని టైలర్లను శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. టైలర్లు అన్నెబోయిన సోమయ్య, లింగయ్య, ధీకొండ నరేందర్, కర్నాటి సుజాత, మిర్యాల సుజాతలను శాలువాలు, మెమొంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బుడిగె శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి దునుక వెంకన్న, ప్రతినిధులు చామల మహేందర్‌రెడ్డి, ఆంజనేయులు, అశోకాచారి, రామ్మూర్తి, శ్రీనివాసులు, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కిశోర్

శాలిగౌరారం : బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కార్యకర్తలు ముందుకు సాగాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండలంలోని చిత్తలూరు గ్రామానికి చెందిన సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, మండల నాయకుడు దాసరి వెంకన్న ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో హైదరాబాద్‌లో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. పార్టీలో చేరినవారిలో బింగి శ్రీను, మామిళ్ళ సాయి, మారుపాక రామకృష్ణ, దుబ్బాక గణేశ్, తరాల రాము, మహేశ్, బద్రి, శివకుమార్, విశాల్, శ్రీకాంత్, మనోజ్, వినయ్, సంజయ్, రాయకృష్ణ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ప్రధానకార్యదర్శి చాడ హతీష్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సోమ రమేశ్, శ్రవణ్, భాను, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ నల్లాలకు మోటార్లు పెట్టొద్దు



వార్డులో పర్యటిస్తున్న మున్సిపల్ కమిషనర్

నల్లగొండ టౌన్ : ఇళ్లల్లోని మున్సిపల్ నల్లాలకు మోటార్లు పెట్టి నీటిని లాగడం చట్ట విరుద్ధమని మున్సిపల్ కమిషనర్ రమణాచారి అన్నారు. మంగళవారం పట్టణంలోని 44వ వార్డులో మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లా లకు పెట్టిన మోటార్లను వెంటనే తొలగించాలన్నారు. పట్టణ ప్రజలు తడి,పొడి హానికర చెత్తను వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలన్నారు. ఇంటి పన్నులు నల్లాల బిల్లులు, చెల్లించాలని కోరారు. అనంతరం పట్టణంలోని పూల మార్కెట్‌ను మున్సిపల్ కమిషర్ సందర్శించారు. ప్లాస్టిను వాడొద్దని వ్యాపారులకు సూచించారు. ప్లాస్టిక్ వాడినట్లయితే జరిమానాతోపాటు షాపు సీజ్ చేస్తామని హెచ్చరించారు. తదుపరి కూరగాయల మార్కెట్‌ను ఆయన సందర్శించారు. రోడ్డుపై కాకుండా మార్కెట్ స్థలంలో కూరగాయలు విక్రయించాలని సూచించారు. షాపుల యజమానులు అద్దెలు, లైసెన్స్ బకాయిలను వెంటనే చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఈఈ రాములు, డీఈలు అశోక్, వెంకన్న, నర్సింహారెడ్డి, ఏసీపీ నాగిరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మూర్తుజా, జేపీఓ ఖాదర్, మున్సిపల్ కౌన్సిలరు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ అందజేత

మునుగోడు : పలివెల గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు పీఆర్‌ఆర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా సైన్స్ స్టడీ మెటీరియల్‌ను టీఆర్‌ఎస్ కార్మిక విభాగం జిల్లా నాయకుడు గుర్రం వెంకట్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. సంస్థ చైర్మన్ చెల్లం పాండురంగారావు, ప్రధానోపాధ్యాయుడు దత్తేశ్వర్, ఉపాధ్యాయులు దామోదర్‌రెడ్డి, నర్సింహ, అంజి, వాణి, స్వాతి, శివ పాల్గొన్నారు.

కట్టంగూర్ : మునుకుంట్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ సహకారంతో మంగళవారం ఆ గ్రామ సర్పంచ్ గడుసు అనితసుధీర్‌రెడ్డి స్టడీ మెటీరియల్, పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. ఫౌండేషన్ సభ్యులు అల్లి సుధాకర్, ముడుసు భిక్షపతి, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు ఉన్నారు.

సీపీఎం నాయకుడికి నివాళి

మర్రిగూడ : సీపీఎంనాయకుడు ముకురోజు వసంతచారి నాలుగో వర్ధంతిని కొండూరు గ్రామంలో మంగళవారం నిర్వహించారు.కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, వసంతచారి సతీమణి ముకురోజు భిక్షమమ్మ, సీపీఎం మండల నాయకులు పాల్గొన్నారు.

వృద్ధులకు సేవచేయడం అదృష్టం

రామగిరి(నల్లగొండ) : వృద్ధులకు సేవ చేసే భాగ్యం దొరకడం తన అదృష్టమని ఎన్‌ఆర్‌ఐ దుర్గ అన్నారు. మంగళవారం స్థానికంగా ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన శ్రీ చైతన్య వృద్ధాశ్రమం కార్యవర్గ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత సంవత్సరం డిసెంబర్ నుంచి ఆశ్రమాన్ని దత్తత తీసుకుని ఆశ్రమంలో సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి 16 ఫ్యాన్లు అందజేశారు. అనంతరం దాతలు దుర్గ, రమాదేవి, రిటైర్డ్ డీఐజీ బ్రహ్మారెడ్డి, లక్ష్మణరావులను సంస్థ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. సంస్థ చైర్మన్ డాక్టర్ గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ హరినాథ్, కోశాధికారి గుండెబోయిన లింగయ్య, గాదె వినోద్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందు పంపిణీ

కేతేపల్లి : మండలంలోని కొండకిందిగూడెం, చెర్కుపల్లి గ్రామాల్లో మండల పశువైద్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు తాపించారు. గొర్రెల పెంపకందార్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అలి వెంకన్న, చెర్కుపల్లి సర్పంచ్ ప్రసాద్, మండల పశు వైద్యాధికారి నవజీవన్, సిబ్బంది స్వాతి పాల్గొన్నారు.

భగీరథ నీటిని ఎప్పుడు సరఫరా చేస్తారు

- నకిరేకల్ మున్సిపల్ సమావేశంలో అధికారులను నిలదీసిన సభ్యులు



సమస్యలపై చైర్మన్‌కు వినతిపత్రం అందిస్తున్న కౌన్సిలర్ యాసారపు లక్ష్మి

నకిరేకల్ : మున్సిపాలిటీ పరిధిలో మిషన్ భగీరథ నీటిని ఇంకా ఎప్పుడు సరఫరా చేస్తారని మున్సిపల్ వార్డు సభ్యులు అధికారులను ప్రశ్నించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మంగళవారం మున్సిపల్ పాలకవర్గ సర్వసభ్య సమావేశం మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలువురు వార్డు కౌన్సిలర్లు వివిధ సమస్యలపై చర్చించారు. 15వ వార్డులో సీసీ రోడ్డు, మురుగు కాల్వలు నిర్మించాలని ఆ వార్డు కౌన్సిలర్ యాసారపు లక్ష్మీవెంకన్న కోరారు. 18వ వార్డులో తాను కౌన్సిలర్‌గా ఎన్నికైన నాటినుంచి నేటివరకు కేవలం రూ.2 లక్షలు కేటాయించారని, ఆ నిధులతో అభివృద్ధి చేయడం ఎలా సాధ్యమని ఆ వార్డు కౌన్సిలర్ దైద స్వప్నరవీందర్ ప్రశ్నించారు. పట్టణంలో అన్ని వార్డులకు ఇంటింటికీ మిషన్ భగీరథ మంచినీరు సరఫరా చేయడం లేదని నిలదీశారు. మూడు రోజుల క్రితం సాక్షి నిర్వహించిన కమిషనర్ ఫోన్ ఇన్ కార్యక్రమంలో ప్రజలు విన్నవించిన సమస్యలను కూడా సమావేశంలో కమిషనర్ దృష్టికి పాలకవర్గ సభ్యులు తీసుకొచ్చారు. కుక్కలు, కోతుల బెడద నివారించాలని కౌన్సిలర్లు కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పట్టణంలో అన్ని వార్డుల్లో కౌన్సిలర్లు తెలియపరిచిన సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రూ.26 కోట్లతో పట్టణంలో రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులు జరుగుతున్నాయని చెప్పారు. కోతులు, కుక్కల నివారణ కోసం చర్యలు చేపడతామని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, వైస్ చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణికృష్ణమూర్తి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతుల దహనం



చిట్యాల : బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

చండూరు : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ బహుళ జాతి కంపెనీలకు అనుకూలమైన బడ్జెట్ అని సీపీఎం మండల కార్యదర్శి, సహాయ కార్యదర్శి మొగుదాల వెంకటేశం, జెర్రిపోతుల ధనంజయగౌడ్ అన్నారు. మంగళవారం చండూరు మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఎం చండూరు మండల కమిటీ సభ్యులు చిట్టిమల్ల లింగయ్య, కొత్తపల్లి నరసింహ, కొత్తపల్లి వెంకన్న, బొమ్మరగోని కుమార్, జెర్రిపోతుల లింగమ్మ, సరస్వతి, చిరంజీవి, సుమన్, శేఖర్, నాగరాజు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక బడ్జెట్

చండూరు : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేకమని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ అన్నారు. సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గట్టుప్పల మండల కేంద్రంలో నిర్వహించిన ధర్నాలో మాట్లాడారు. అనంతరం బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, ఖమ్మం రాములు, ఎండీ రబ్బాని, కర్నాటి వెంకటేశం, వడ్డేపల్లి లక్ష్మయ్య, ఒర్సు వెంకన్న, పగిళ్ల చంద్రమౌళి, అబ్బయ్య, పసుపుల చెన్నయ్య, ఖమ్మం రాములు, పెద్దగాని నరసింహ,విశ్వనాథం, శంకరయ్య పాల్గొన్నారు.

చిట్యాల : ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సంపన్నుల ప్రయోజనాల కోసమే ఉందని ఆరోపిస్తూ చిట్యాలలో మంగళవారం సీపీఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ శ్రీశైలం, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, జిట్ట సరోజ, నాయకులు ఐతరాజు నర్సింహ, నారబోయిన శ్రీనివాసులు, లడే రాములు, గుడిసె లక్ష్మీనారాయణ, కందుల అనిత, నాగమ్మ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

నల్లగొండ టౌన్ : పట్టణంలోని 26వ వార్డులో యశోద హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని తెలంగాణ హజ్ కమిటీ సభ్యురాలు, 26వ వార్డు కౌన్సిలర్ అసిమా సుల్తానా బషీరుద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గుండె సంబంధిత వ్యాధులు, మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, టుడి ఈకో, ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. యశోద హాస్పిటల్ డాక్టర్లు సోహెల్, హర్షద్, శివాని, అన్సిల్మో, కార్డియాలజీ టెక్నీషియన్ ఉమాదేవి, హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్లు సాజిద్ హుస్సేన్, వాసు కిరణ్‌రెడ్డి, ఆబిద్ అలీ పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్యశిబిరం

చిట్యాల : ఏపూరు జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు దివీస్ ల్యాబొరేటరీస్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు డాక్టర్ శశిధర్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైనవారికి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సౌజన్యవతి, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, జి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కొర్లపహాడ్‌లో

కేతేపల్లి : కొర్లపహాడ్ గ్రామంలో ఆయుర్వేద శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 165 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, డయాబెటీస్, కీళ్ల నొప్పులు తదితర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి ఉచితంగా ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కేతేపల్లి, ఆయిటిపాముల ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు రామచంద్రయ్య, ఎస్.ప్రభాకర్‌రావు, సిబ్బంది నర్సింహారెడ్డి, సైదులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ ర్యాలీ

కేతేపల్లి : గ్రామంలో స్వచ్ఛతను పెంపొందించేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఇనుపాముల సర్పంచ్ జాల వెంకట్‌రెడ్డి కోరారు. గ్రామాభివృద్ధి ప్రణాళికలో భాగంగా మంగళవారం ఇనుపాముల గ్రామంలో స్వచ్ఛభారత్ మిషన్ అధికారులు పర్యటించి సమస్యలను గుర్తించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ చెత్తను నిర్దేశించిన ప్రాంతాల్లో మాత్రమే వేయాలని సూచించారు. ఎంపీడీఓ రమేష దీన్‌దయాళ్, స్వచ్ఛభారత్ మిషన్ కోఆర్డినేటర్ శంకర్‌బాబు, మొహినుద్దీన్, ఏపీఓ సురేందర్, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని ఆందోళన

నకిరేకల్ : రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన రాజు కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో మంగళవారం మృతుడి కుటుంబీకులు మృతదేహంతో ఆందోళనకు దిగారు. నకిరేకల్‌లోని పద్మానగర్‌కు చెందిన గాజుల రాజు(24) అనే రైల్వే ఉద్యోగి తిప్పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాక్టర్ ఢీకొట్టడంతో సోమవారం రాత్రి మృతి చెందాడు. కేసు పెట్టేందుకు కుటుంబీకులు అదేరోజు రాత్రి తిప్పర్తి పోలీస్ స్టేషన్‌కు వెళితే ఎస్‌ఐ పిటిషన్ తీసుకోకుండా ప్రమాదానికి కారకులైన వారికి అనుకూలంగా వ్యవహరించి జాప్యం చేశాడని ఆరోపించారు. కేసు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తిప్పర్తి ఎస్‌ఐపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని నకిరేకల్ రూరల్ సీఐ రాఘవరావుకు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.